**కథ**

# అందమైన మలుపు

**అసలా విషయం చెప్పకూడదనుకున్నాను. కానీ చూస్తూ చూస్తూ తనకెలా చెప్పకుండా ఊరుకోవడం?**

**నన్ను నమ్మి నాతో ఏడడుగులు నడిచినందుకు పుట్టింటి వాళ్ళతో బంధం తెగిపోయింది. పెళ్ళయి ఐదేళ్ళవుతున్నా, ఒక పాప పుట్టి మూడేళ్ళవుతున్నా... ఒక్కసారైనా తన వాళ్ళను నా ముందు గుర్తు చేయలేదు.**

నేను అపుడపుడు 'టచ్' చేసి మనసులోని దిగులును కడిగేసే వాడ్ని. అది కూడా నా తృప్తి మాత్రమే. నిజమెంతో నాకే తెలియదు.

నేను ఒకసారి ''పాపను మీ వాళ్ళకు చూపించడానికి వెళదాం..'' అన్నాను.

''వద్దు. వాళ్ళు మనల్ని కనీసం లోనికైనా రానివ్వరు. మా నాన్న సంగతి తెల్సిందేగా. అయినా వాళ్ళకు లేని ఫీలింగ్ మనకు కూడా అవసరం లేదు. నేనెప్పుడూ వాళ్ళకోసం బెంగపెట్టుకోలేదు. కానీ నువ్విలా నా గురించి తరచి తరచి ఆలోచించడమే నాక్కాస్త దిగులనిపిస్తోంది'' అంది కుండబద్దలు కొట్టినట్లు.

''అది కాదూ..''

''నాకేం చెప్పొద్దు. ఏ రోజైనా నిన్ను నిందించానా? మన ప్రేమను కించపరిచే విధంగా ప్రవర్తించానా? అలాంటప్పుడు ఈ ఆలోచనలెందుకు? మా వాళ్ళతో బంధం తెగినా మీ.. ఐ మీన్ మన వాళ్ళతో ఏర్పడిందిగా. నాకెపుడూ అలాంటి శూన్యతా భావం కలగలేదు. నాకు నీలాగే అందరినీ చూసుకునే మనసుంది'' అంది మళ్ళీ అంతే ఉద్వేగంగా.

నోట మాట రాలేదా రోజు నాకు.

మరి అలాంటి చందనతో ఈ విషయం చెబితే ఎలా రియాక్టవుతుందో అనే ఆతృతతను మనసులో దాచుకుని మెల్లగా చెప్పేశా.

క్షణం...క్షణమే! ముఖంలో రంగులు మారాయి.

''ఏం మాట్లాడుతుందా'' అని చెవులు రిక్కించి అటే చూస్తున్నా.

''మనూ..! మనుషులు ఇలా మానసిక బలహీనులు. చాలా మంది ఇలాంటి సమయంలోనే ఓదార్పు, ధైర్య వచనాలు కోరుకుంటారు. మా నాన్న దీనికేం మినహాయింపు కాదు. అయినా ఇన్నాళ్ళ తర్వాత మనం వెళ్ళినా నే గుండెలకేం హత్తుకోరు. మా నాన్నే అంటే మా అన్నయ్యలు ఇంకా అంతకంటే ఎక్కువ. సో. మనం తెలియనట్లే ఉండిపోదాం. ఈ విషయం ఏ ఫ్రెండ్ చెప్పేవరకు తెలియలేదు. మనకేమైనా కబురు చేశారా పరుగెత్తుకు వెళ్ళడానికి?'' అంది కఠినంగా.

''అలా అనకు చందూ. ఏదయినా కన్న తండ్రి పాపం హాస్పిటల్‌లో ఉంటే..ఒక్కగానొక్క కూతురివి..''

''కావచ్చు. కానీ కోపం, ఆత్మాభిమానం, పట్టింపులు వాళ్ళకే కాదు నాకూ..మనకూ ఉంటాయ్. నాదీ ఆ రక్తమే!'' అంది నా మాటలను నిర్దాక్షిణ్యంగా మధ్యలో తుంచేస్తూ.

ఏం చేస్తాను నేను. నోరు మూసుకున్నాను.

★ ★ ★

రాత్రి ఆలోచిస్తూ ఆలోచిస్తూ ఎవరికి వారే చెరో ధృవంలా ఉండిపోయాం. చందన నిద్ర పోవడం లేదు. ఎక్కడో ఒక మూల హృదయంలో కలుక్కుమంటున్నట్లు తన కదలికలు.

నేను నెమ్మదిగా భుజంపై చెయ్యేసాను.

''సారీ..!'' అంది తను మరోలా అర్థం చేసుకుని.

వెంటనే ''..అందుక్కాదు'' అంటూ లేపి కూర్చోబెట్టాను.

నా వైపు చూడడం లేదు. దగ్గరికి తీసుకుని నా ఒళ్ళో తల పెట్టుకున్నాను.

ముంగురులు చెవులపై నుండి సవరిస్తూ ''చందూ...నాకు తెలుసురా నీ మొండి పట్టుదల. కానీ ఒక్కోసారి మనసు వజ్రంలాంటిదైనా వెన్నలా కరగడానికి సిద్ధపడుతుంది. వాళ్ళు మనల్ని ద్వేషించారు. ఒప్పుకుంటాను. కానీ అదే దారిలో మనం నడుద్దామా? మనమెపుడూ ఒక మెట్టు పైనే ఉండి ఆలోచించాలి. ఏ కుటుంబమైనా ఇరవై ఏళ్ళు పెంచి పెద్ద చేసిన కూతురు పరువు తక్కువ పని...వాళ్ళ దృష్టిలో చేసి వెళ్ళిపోతే కోపం, అసహ్యం, ద్వేషం తెచ్చుకుంటుంది. మన పరిధిలో మాత్రమే ఆలోచిస్తూ వాళ్ళను, వాళ్ళ అభిప్రాయాలను ఏనాడైనా పట్టించుకున్నావా? వాళ్ళలా ఒక్కసారి ఆలోచించు..తెలుస్తుంది. నేను నా కుటుంబంతో మంచి సంబంధాలతోనే ఉన్నాను...కానీ నీ కుటుంబంతో నీకున్న అపురూప బాంధవ్యాలు తెగిపోయాయి. నీ మనసున ఏదో ఒక మూల ఈ వెలితి, దాన్ని ప్రతిబింబిస్తూ నీ ప్రవర్తన నాకర్థమవుతూనే ఉన్నాయి.'' అంటూ కళ్ళలోకి చూశాను. నన్నే చూస్తోంది కళ్ళార్పకుండా.

''నీ వ్యక్తిత్వానికి మీ నాన్నగారే మోడలని తెలుసు. ఇంట్లో మీ నాన్నంటేనే నువ్విష్టపడతావని తెల్సు. మీ నాన్నకి నువ్వే పంచ ప్రాణాలని తెలుసు. అలాంటి రెండు ఒకే లయలో కొట్టుకునే గుండెలు ఇప్పుడు వేరు వేరుగా స్పందిస్తున్నట్లు ప్రవర్తించి నా ప్రక్కనున్నవాళ్ళకి అది ఒకే శబ్దంగా వినిపిస్తుంది. నా మాట విను. రేపు ఒకసారి వెళ్ళి పలకరించి వద్దాం. ఇది నీ నుండి నేనేం ఎక్కువ గౌరవం పొందడానికో, నీకు సానుభూతి చూపించడానికో చేస్తున్న పని మాత్రం కాదు. అది ఆ ఇంటి ఒక్కగానొక్క అల్లుడిగా నా కనీస బాధ్యత. నీకిష్టం లేకపోతే... నిజంగానే ఇష్టంలేకపోతే, జస్ట్ పాపను తీసుకుని వెళ్ళి చూసి వస్తా. దీనికైనా ఒప్పుకోవాలి. ఇది కూడా డిమాండ్ కాదు. కోరిక అంతే!'' అని ఆగాను.

ఆ కళ్ళనిండా కన్నీళ్ళే! ఇన్ని రోజుల మా జీవితంలో తన కళ్ళలో కన్నీళ్ళు చూసి ఎరగను. చాలా ప్రాక్టికల్‌గా, పాజిటివ్‌గా ఉండే చందనేనా ఇలా కన్నీరుగా కరిగింది. నాకేం మాట్లాడాలో అంతుపట్టక అలాగే చూస్తున్నాను.


అంతలో నా ఛాతిలో తన ముఖం దాచుకుని గట్టిగా వాటేసుకుంది. ఆ కన్నీళ్ళు నా ఛాతినంతా తడిపేస్తున్నాయి.

కొంతసేపటికి ఎర్రబడ్డ కళ్ళతో తల పైకెత్తి చూస్తూ ''ఆడదాని మనసులో ఆమెకు తెలీని దిగులు కూడా నీకు కనబడుతుందా?! ఎదుటివారి గురించి ఇంతగా పరితపించమని నీకెవరు చెప్పారు? నువ్వింత మంచి వ్యక్తిత్వం గల వాడివి కాబట్టే నా కుటుంబంలో అల్లారుముద్దుగా పెరిగే నేను వాళ్ళందరినీ వదిలేసి నీ వెంట వచ్చేశా..'' అంది నా చేతులను తన మెడ చుట్టూ వేసుకుంటూ.

నేను అలాగే ఆ మాటలు వింటున్నాను.

''రేపు నువ్వూ, నేనూ, పాపా అందరం వెళుతున్నాం'' లయబద్ధంగా అంది నా అరచేతిని తన పెదాలకు తాకించుకుని.

★ ★ ★



నేను కారు పార్క్ చేసి వ ...స రికి చాలా ఉత్కంఠగా ఎ... రు చూస్తోంది నాకోసరి.

"చందూ..మొదట న... ర్వె క్కడావివే వెళ్ళు. నన్ను ... ర్తు చేస్తేనే బయటికొచ్చి పిల... ఫు. అందాక నేనిక్కడే కూ... ం టాను.." అని విజి... ర్స్ కూర్చునే వైపు నడిచాను.

ఏమీ అనలేక పాపతో ... పే లికి వెళ్ళింది.

నాకేమో ఆలోచనలు ... ర్వం పర్థం లేకుండా వస్తున్నాయి.

'నన్నసలు చూడాలను ...ం టారా..ఎలా అనుకుంటా ... పాపం! ప్రాణంగా పెంచుక న్న కూతురిని వారికి దూర గా లాక్కుపోయాగా!' ...లా మనసు నాతో మౌన గా సంభాషిస్తోంది.

ఇంతలో నా ఆలోచన కు భంగం కలిగిస్తూ ఎవరో నా వైపు వచ్చి మాట్లాడుకుం ... న్నారు. అటు వైపు చూశా ... ఎక్కడో చూసినట్లు క ...ళ్ళు భావిస్తున్నాయి. కానీ మె ...డే గుర్తుపట్టడం లేదు. ...రి మాటలను బట్టి వ ...ళ్ళు నాన్నను ఇక మీదట పోషిం...డమెవరని..హాస్పిటల్ బిల్లు ఎవరెంతేసుకుని కట్ట...మని దాదాపు వాదులా డుకున్నట్లుగానే మాట్లాడ...కుంటున్నారు. పక్కన నాలాంటి వాళ్ళున్నారన్న ధ్య...్సే లేనట్లుంది వారికి. చివరికేదో ఏకాభిప్రాయా...కి వచ్చినట్లు లోనికి వెళ్ళారు.

'మా చందనేమో ఇంకా ...ావడం లేదు. ఎంతైనా ఐదు సంవత్సరాల విరామ... కదా! ఎంత ఆప్యా యంగా మాట్లాడుకుంటు... ఉంటారో? పాపను చూసి ఏమంటారో!' ఇ... అనుకుంటుండగా నెమ్మదిగా అడుగులేస్తూ నా...పే వస్తోంది చందన.

ఏం చెబుతుందాని అటు...పే చూస్తున్నాను.

"రా..!" అంటూ నా చే...యి పట్టుకుని తీసుకు పోతోంది కళ్ళతో నవ్వుతూ

అందరూ మమ్మల్నే చ...స్తున్నారు. ఎందుకో నాక్కూడా కాస్త ఎక్సైంటి...గానే ఉంది. గదిలో చాలా మందే ఉన్నారు. ఈ... రోజే డిశ్చార్జవుతున్నా డని ఇట్టే తెలుస్తోంది.

లోనికి వెళ్ళి నిలబడ్డాను.

★ ★ ★

మా మామగారు నాకేం క...త్తకాదు. నాకు ఆయన చదువు నేర్పిన గురువు. నే...యన ప్రియశిష్యుణ్ని. ...ఆయన చేతిలో రూపుదిద్దుకున్న మట్టిముద్దను. ...ారి తప్పకుండా దండించడం వల్లనే ఇలా తయా...య్యాను. క్లాసుకెప్పుడూ ఫస్ట్ రావాలని ...బుతూ 'జీవితా'న్నిచ్చిన దేవుడాయన.

నాకంటే మరో రెండు తరగతులు తక్కువ చదివే ...ాస్టారి కూతురు చందన కూడా అదే స్కూల్లో ...దువుకునేది. సార్ కొడుకులు ముగ్గురు ఎక్కడె ...క్కడో చదివేవారు. చందన నిజంగా చందనపు ...ొమ్మే! తెలిసీ తెలియని వయసులోనే తనంటే ...క రకమైన ఇష్టం మొగ్గతొడిగింది.

ఆమె కోసమే అన్నట్లు విపరీతంగా చదివేవాడిని. ...ాకొచ్చే మార్కులు చూసి సార్ గర్వంగా అనే...ారు- "వాడు నా శిష్యుడు.." అని. నా పట్టు...ల, క్రమశిక్షణ, పేదరికం, కులం.. అన్నీ తెలుసు ...ందనకు.

కానీ ఇవేం పట్టించుకోనట్లు కనబడేది. ఎన్నో ...ార్లు చందనను ఇంట్లో వదిలి ఊరెళుతూ నన్నే ...ోడుగా ఉంచినా, ఆ సమయంలో కూడా ...ాటలు తక్కువే... పొడిపొడిగా.

సార్‌కి నేనంటే ఎంతో నమ్మకం. సారంటే నాకు ఎంతో గౌరవం. అయినా నా మనసు చందనను అభిమానించడం మానలేదు. అదింకా వయసు పెరుగుతున్న కొద్దీ ఆరాధనగా మారింది.

నా చదువుకు సంబంధించిన ప్రతి విషయం పట్టించుకునే సార్ సలహానునుసరించి పీజీ ఎంట్రన్స్ రాశాను. క్యాంపస్‌లో ఫ్రీ సీటు వచ్చింది.

ఇంతకాలం అందరితో కలిసి ఉన్నవాడిని ఒక్కసారిగా హైదరాబాద్ వెళ్ళి చదువుకోవడం అంటే కాస్త బెరుగ్గానే అనిపించింది. సార్ ధైర్యం చెప్పారు.

బయలుదేరే ముందు చందన వాళ్ళింటికెళ్ళాను. మంచి ఉద్యోగంతోనే ఊరికి రావాలని సార్ భుజం చరిచారు. ఇంకెవరికోసమో అన్నట్లు ఇల్లంతా వెదుకుతున్నాను చూపులతో- కనీసం దర్శనమైనా చేసుకుందామని.

"చందన కిచెన్‌లో ఉంది. చెబుతావా?" అంది చందన వాళ్ళమ్మ అర్థం చేసుకున్నట్లు.

మాట్లాడడానికి ధైర్యం చాలడం లేదు. కాసేపటికి అక్కడి నిశ్శబ్దాన్ని జయిస్తూ నా మాటలు ముద్దగా బయటికి వచ్చాయి.

"అలాగే.." అంది. ఇటు తిరగకుండానే, వెళుతున్నానన్న నా మాటలకు.

ఇంకేమైనా మాట్లాడితే బాగుండన్న ఉత్సుకతతో

**సుగంధ శ్రీనివాస్**

అక్కడే నిలబడ్డాను.

నా మనసులో ఎగిసిపడ్డే అలజడి తనకి వినబడినట్లుగానే..''ఏం కావాలనుకుంటున్నావ్'' అడిగింది.

''సార్ గర్వపడే ఉద్యోగం చేయాలనుకుంటున్నా'' ఉద్వేగంగా చెప్పేశాను.

''సారంటే అంతిష్టమా?'' వెనక్కి తిరిగి చూసిందీసారి.

తలూపాను అవునన్నట్లు.

''మరి నేను..?'' తీక్షణంగా చూస్తూ అడి

### బాలా బాగుంది

ఇదేమీ సినిమా టైటిల్ కాదండోయ్. నిత్యం సినిమా షూటింగ్స్‌తో బిజీగా ఉండే తారలు పర్సనల్‌లైఫ్‌ని అంతగా ఎంజాయ్ చేయలేరు. షూటింగ్స్ అయిపోయాక బయటికి వెళ్లాలంటే ఎంతో ఇబ్బందిగా ఫీలవుతారు. పర్సనల్ లైఫ్‌కీ, ప్రొఫెషనల్ లైఫ్‌కి మధ్య ఎంతో అగాధం ఏర్పడుతుంటుంది. లారా దత్తా మాత్రం రెండింటినీ సమన్వయపరుచుకుంటూ ముందుకు సాగితే ఎలాంటి ఇబ్బందులు ఉండవంటోంది. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. ఇండస్ట్రీలో ఒక స్థాయికి రావడానికి ప్రేక్షకులే కారణం. వారిని విస్మయం వేయడం మంచిది కాదు అంటున్న లారా తన వ్యక్తిగత జీవితం చాలా బాగుందంటోంది.

గింది.

శరీరం ఆరివైపోయినట్లుగ అయిపోయింది నా పరిస్థితి.

''చెప్పు..మరి నేనో?'' అదే బిగువు గొంతులో.

''అదీ...'' ఏం చెప్పాలో తెలీక ఆగిపోయా.

''భయపడుతున్నావా? అంతటివాడివైతే నన్నిన్నాళ్ళుగా ఎందుకు ఆరాధిస్తున్నట్లు? బతకడానికి ఆక్సిజనే కాదు ఆత్మవిశ్వాసం కూడా ఉండాలి'' అంటూ నా వైపు వస్తోంది.

''...కొత్తగా మాట్లాడుతున్నాను కదూ! ఇలా మొదటి నుండి ప్రవర్తిస్తే నువ్వు హైదరాబాద్ కాదు కరీంనగర్ కూడా దాటకపోయేవాడివి. నీ కెరీర్‌కు అడ్డువచ్చే పని నేనేది చేయను. కానీ నువ్వంటే నాకిష్టం. నువ్వే అరుదైన అబ్బాయివి. నీ కష్టపడే స్వభావం, కృతజ్ఞత, సున్నితమైన మనసు.. నన్ను బాగా ఆకట్టుకున్నాయి. ఈ వయసులో ఇది ఆకర్షణే కావచ్చు. కాని ముందు ముందు ప్రేమగా మారితే నన్నేం చేస్తావ్?'' అంది.

ఒక్క క్షణం ఆగాను. ''పెళ్ళి చేసుకుంటాను'' అన్నాను దృఢంగా.


''ఎవరెవరికోసమో త్యాగం చేయాల్సి వస్తే అసలు ప్రేమించనే కూడదు గుర్తుంచుకో. ఇకమీదట నీ భవిష్యత్‌లో నేనూ ఒక భాగాన్ని. కాపాడుకుంటావు కదూ!'' అంది మాట ఇమ్మని చేయి సాచి.

కళ్ళలో నీటిపొర పరుచుకుంటుండగా చేతిలో చెయ్యేసాను. తనని తాకడం అదే మొదటిసారి.

ఇక నేను ఏ ఆతృతా, దిగులు లేకుండా బయటికి నడిచాను.

ఆమెను గెలవాలంటే ఈ ఒక్క జన్మ సరిపోదనే నా గతకాలపు నిరాశకు బదులు ఈ జన్మకే గెలిచితీరాలనే ఆశ అంకురించింది.

గెలిచే తపనే ఆయుధంగా ఆమె పైనే ఉన్న ఆశనే శ్వాసిస్తూ నిరంతర సైనికునివలే పోరాడాను. కష్టమని వెనకడుగు వేసినా, అసాధ్యమని



ఆగిపోయినా..మిగిలి ఉండే ఈ జీవితం అర్థరహితం అనుకునేవాడిని.

స్పష్టమైన లక్ష్యం చాలా తెగింపునిస్తుందని అర్థమైంది. పీజీతోనే ఖాళీ సమయంలో గ్రూప్స్ ప్రిపేరయ్యాను. అంతా కలిపి మూడేళ్ళు గడిచేసరికి సి.టి.వో.గా మారాను.

ఒక్క రూపాయి లేక పదో తరగతిలో కూడా పలక మీద బలపంతో రాసుకున్న బ్రతుకు నాది. అలాంటిప్పుడు లక్షలకు లక్షలే పన్నులు వేసి ప్రభుత్వానికి ముట్టజెప్పే ఉద్యోగం సంపాదించాను.

ఉద్యోగంతోనే ఊళ్ళో అడుగుపెట్టాలన్న గురువు గారి నిబంధనతో గెలిచి ఇంటికొచ్చాను. అప్పటికే విషయం తెలిసిన అమ్మ నేను రాగానే నా తలను రెండు చేతులతో తాకి మొటికలు విరుచుకుంది ''నా బంగారు కొండ'' అంటూ.

నా కోసమే అన్నట్లు సార్ స్వీటుతో ఎదురు చూస్తున్నారు. ఇంట్లో అడుగు పెట్టగానే ఆనందంతో కౌగిలించుకున్నారు. అదే మొదటిది ఇప్పటి వరకు చివరిది.

చందన వైపు చూశాను. అదే చూపు. ఆ చూపులో నమ్మకాన్ని వమ్ము చేయలేదన్న ప్రశంస. పెదవి దాటని మాటలు వినబడుతున్నాయి.

ఈ సంతోష సమయంలోనే చెప్పేయాలనుకున్నాను.

నా నోటి వెంట వచ్చిన మాటలకు చందన నమ్మలేనట్లు చూసింది నన్ను. 'ఎంత ధైర్యం?' అన్నట్లు.

కానీ సార్ గడ్డకట్టిన గాలిని పీల్చుకుంటున్నట్లు మారిపోయారు. చందన వాళ్ళమ్మ నోరు తెరిచింది.

నా ఇరవై అయిదు సంవత్సరాల జీవితం-నాపై ఉన్న ఆప్యాయత, ప్రేమ, ఇష్టం స్థానే అసహ్యం, కోపం, నమ్మకద్రోహం అనే భావనలన్నీ కలిసిపోయి జ్వాలలా మండుతున్నాయి ఆ కళ్ళలో-అప్పటికే వేరొకరితో పెళ్ళి నిశ్చయమైన చందన నావెంట రాబోతోందని తెలిసి.

అంతే! మా గురు శిష్య అనుబంధం కూలిపోయింది. చాలామంది నన్ను అసహ్యించుకున్నారు.. గురుద్రోహి అంటూ.

★ ★ ★

సార్ నా వైపు చూస్తున్న చూపులకి అర్థాలు వెతుక్కోవడంలో నిమగ్నమై తడబడుతున్న అడుగులతో మరో నాలుగడుగులు ముందుకు వేశాను. మా బావమరుదులైతే నన్నే చూస్తున్నారు.

సార్ వైపు చూడడానికి కాస్త

భయం. అది గౌరవంతో కూడిన భయం. అదేనేమో గురువంటే భక్తి భయం.

హార్టెటాక్ వచ్చిన వాడు.కదా.. మోషనల్‌గా ఫీల్ కాకూడదని ఆయన దృష్టి పథం నుండి కాస్త పక్కకి జరిగాను.

''ఏమ్మా! మీ ఆయనకు మాటలు రావా?'' అన్నాడు నెమ్మదిగా చందన వైపు చూస్తూ.

వెంటనే నా గుండె అదిరి పడింది.

## కొత్త ఇన్నింగ్స్

టాప్‌హీరోలతో కలిసి నటించడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని చెబుతోంది గజాలా. 'జానకి వెడ్స్ శ్రీరామ్' తర్వాత ఏ సినిమాలో నటిస్తోందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారంతా. అయితే గజాలా మాత్రం తనకి మోనాటనీ అంటే ఇష్టం ఉండదంటోంది. అందుకేనేమో ఆమె తన దృష్టినంతా తమిళ చిత్రాలపై పెడుతోంది. తెలుగులో మంచి గ్లామర్, పెర్ఫార్మెన్స్ ఉన్న పాత్రలు చేసిన గజాలా ఇప్పుడు తమిళంలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. తమిళ సీమలో ఈ అందాలభామ ఏ సంచలనాలు సృష్టిస్తుందో చూడాల్సిందే.

తలెత్తి చూశాను అటువైపు. ఉబికి వస్తున్న కన్నీళ్ళు ఆ రెండు కళ్ళలో.

''సార్..'' అంటూ ఉద్వేగంగా వెళ్ళి రెండు చేతులు పట్టుకున్నాను.

''ఇంకా సార్ అంటావేంటి? మామయ్యా అనూ!'' అని తలపై చెయ్యేసి బెడ్‌పై కూర్చోబెట్టుకున్నారు.

''నా కూతురు ఇప్పుడే అంతా చెప్పిందయ్యా..నీ మంచి మనసు నాకు తెలియందా? నువ్వు నా శిష్యుడివి. నన్నెలా మరిచిపోతావ్'' అని చిరునవ్వు నవ్వారు.

''మనుషులంతా ఒక్కటే అని నీతులు చెప్పడమే తెలిసినవాడిని, మీ ప్రేమను అర్థం చేసుకోకుండా కులం గురించి, అంతస్థుల గురించి ఆలోచించి నేను సగటు మనిషిగానే ప్రవర్తించినందుకు ఇప్పుడు సిగ్గనిపిస్తోంది. మంచి మాటలు చెప్పి వాడిగా నేను మిగిలిపోతే, అవి పాటించిన వారుగా మీరు నాకంటే గొప్పవాళ్ళయిపోయారు'' అని ఆగారు.

ఒకసారి అందరినీ పరిశీలనగా చూశాను. ఓ వైపుగా వాళ్ళ వాళ్ళ భార్యలతో నిలబడి ఉన్నారు మా బావమరుదులు. వారి మాటలు నేను విన్నానన్న సంగతి వారికింకా అర్థం కావడం లేదు.

కానీ ఇది జరగడానికి గల కారణాలు అన్నీ నాకర్థమయ్యాయి. చందన వాళ్ళమ్మ వైపు చూశాను. ముఖమంతా దిగులు పరుచుకుంది. ఆ దిగులుకి అర్థం కూడా నాకర్థమైంది.

సార్ రిటైరై ఇంకా నెల రోజులు కూడా గడవక ముందే డబ్బుల గురించీ, వాళ్ళని పోషించడం గురించి పోట్లాడుకుంటున్నారు మా బావమరుదులు.

నేను గది బయటికి తీసుకుపోయి చందనకు చెప్పిన విషయం తనను విస్మయానికి గురిచేసిందని తెలుస్తూనే ఉంది. అంతలోనే నా తర్వాత ఆలోచన చెప్పాను.

మొదట నా వైపు ఎంత ఆశ్చర్యంగా చూసిందో ఆ తర్వాత రెండు క్షణాలకు అంతే ఆరాధనగా చూస్తూ, ''ఒప్పుకుంటారా?'' అంది.



''పద'' అని గదిలోకి నడిచాను.

''నాన్న..మిమ్మల్నిద్దరినీ ఇంటికి **తీసుకుపోతా**మంటున్నాడు మనోహర్'' అంది **చందన. నేను** ప్రక్కనే నిలబడ్డాను.

అర్థం కానట్లు చూశారందరూ.

''ఇన్నాళ్లు మీ అమ్మాయి ప్రేమను మీరు **పొంద**లేదు, మీ ఆప్యాయత ఆమెకూ చెందలేదు. **అందు**కని ఇక ముందు ఇలా జరగకూడదంటే **మీరి**ద్దరూ మా దగ్గర ఉండాలి'' అని ఆగాను.

''మీ అల్లుడన్న విషయంతో తిరస్కరించాలనిపిస్తే మీ శిష్యుడన్న విషయం గుర్తుంచుకుని ఒప్పుకోండి'' సార్ దగ్గరికి వెళ్ళి చేతిని స్పృశిస్తూ అన్నాను.

''మేము ఉన్నాంగా'' అన్నాడు చందన పెద్దన్నయ్య.

''మరి మేమూ ఉన్నాంగా! చందన వాళ్ల కూతురు కాదా?'' అనడిగాను.

''ఇంకో విషయం మీ పేరున ఉన్న ఏ ఆస్తితోను, మీ దగ్గరున్న డబ్బుతోను మా వద్దకు రావద్దు. కేవలం అత్తా మామలుగానే రండి'' అన్నాను సార్ వైపే చూస్తూ.

సార్ నా మాటలు అర్థం చేసుకున్నట్టు తన ముఖకవళికలు చెబుతున్నాయి.

''ఏమంటావ్ చందూ?'' అన్నాను చందన వైపు తిరిగి.

''అవును'' అంది తను స్థిరంగా.

''వీళ్లను రెడీ చేయ్. నేను హాస్పిటల్ బిల్ పే చేసి వస్తా'' అంటూ వెళ్లబోయాను.

''మేం కడతాంలే'' అన్నాడు చందన చిన్నన్నయ్య నిర్లక్ష్యంగా.

''ఈ క్షణం నుండే మా మనుషులయ్యారు వాళ్లు. ప్రతి అవసరం మేమే చూసుకుంటాం. ఆ హక్కు మాకు ఉంది'' అని కఠినంగా అనేసి బయటికి నడిచాను.

కారులో ఎక్కుతూ ''రుణం తీర్చుకుంటున్నావా?'' అడిగారు సార్ నా వైపు తిరిగి చూస్తూ.

''కాదు! మీ మనసు కష్టపెట్టిన తప్పును దిద్దుకుంటున్నాను'' అని చందన వైపు చూశాను. తన కళ్లలో కోటి కాంతుల వెలుగులు విరజిమ్ముతున్నాయి.

మెట్లపై నిలబడి చూస్తున్న కొడుకులూ, కోడళ్లను ఒకసారి తేరిపారా చూస్తూ గర్వంగా కూతురి భుజం తట్టారు సార్- అదే మా మామయ్య.

కారు స్టార్ట్ చేస్తూండగా ఈ అందమైన మలుపు తలుచుకుని నా పెదాలపై చిరునవ్వు పూసింది.